



# ఎన్నారై నెం.1



**ఖండాంతరాలు దాటినా ఓలలాడిన ఊరిపై ఎనలేని ప్రేమ**

**సొంత లాభం కొంత మానుకుని గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం**

**ఆపదలో ఉన్న అభాగ్యులకు ఆ యువకుడే అపన్నహస్తం**

**కుల, మతాలకు అతీతంగా విస్తరిస్తున్న సేవలు**

**విద్యార్థుల చదువుకు పెద్దన్నలా చేయూత**

**గోవిందాపురంలో అందరి తలలో నాలుకలా కీర్తిగడించిన ఎన్నారై**

**భాగం వంశానికి కుటుంబ ప్రతిష్ట పెంచుతున్న**

## భాగం రాకేష్

(కెరటం న్యూస్, ఖమ్మం ప్రతినిది)

కాలం కలిసొచ్చి బ్యాంకు ఖాతా నిండా డబ్బులు పోగైతే పక్క వారిని పలుచనగా చూసే రోజులివి.. ఆస్తి కలిసొచ్చి అందలమెక్కితే తోడ బుట్టిన వారినైనా లెక్క చేయని కాలమిది.. చేతి నిండా సొమ్ములు ఉంటే చివరికి తల్లిదండ్రిని కూడా కానని జగత్తు ఇది.. ఇలాంటి కలి కాలపు రోజుల్లో ఓ యువకుడు మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచి అందరి మన్ననలు పొందుతున్నాడు. దేశం విడిచి ఖండాంతరాలు దాటి వెళ్ళినప్పటికీ పుట్టి పెరిగిన ఊరును, ఆ పల్లె వాసనలను మరచిపోలేదు.. ఊరిని ప్రేమిస్తూ, ఆ గ్రామ వాసుల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నాడు.. భవిష్యత్ పౌరుల విద్యకు చేయూతగా నిలిచి వారి ప్రతి అడుగు బంగారు మయంగా మారేందుకు తోడ్పాటును అందిస్తున్నాడు.. ఇలా ఎన్నెన్నో ఎల్లలు లేని సేవా కార్యక్రమాలను కుల, మతాలకు అతీతంగా చేపడుతూ కని, పెంచిన తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేస్తున్నాడు.. ఇంతకీ ఆ యువకుడు ఎవరో తెలుసుకోవాలని కుతూహలంగా ఉంది కదూ..! బోనకల్లు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన భాగం రాకేష్ సేవ తత్పరత గురించే మనం చెప్పుకుంటున్నాం.. చిన్న నాటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నత విద్యే ఆయుధంగా అమెరికా గడ్డపై ఉద్యోగం చేస్తున్న రాకేష్ సొంత ఊరికి సేవ చేస్తున్న తీరుపై సంచలన దినపత్రిక "కెరటం న్యూస్" అందిస్తున్న ప్రత్యేక కథనం మీకోసం.






మూడు పదుల వయసు కూడా దాటని భాగం రాకేష్ నూరేళ్ల ప్రతిష్టను మూట కట్టుకున్న తీరు ఔరా..! అనిపిస్తుంది. సొంత గడ్డను వీడి సప్త సముద్రాల ఆవలికి వెళ్లినప్పటికీ పల్లె ప్రకృతి అందాలను, ఆ పల్లె వాసనలను మరువని రాకేష్ నిత్యం సొంత ఊరి కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్న వైనం అబ్బురపరుస్తోంది. ఇంతగా చెప్పుకుంటున్న రాకేష్ ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గోవిందాపురం గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. అతని తండ్రి రాధాకృష్ణ మూర్తి ఒక సన్న కారు రైతుగా జీవనం సాగించేవాడు. తల్లి నాగలక్ష్మి గృహిణిగా కుటుంబ పోషణ చూస్తుండేది. వారికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు భాగం రాజేష్ సాఫ్ట్‌వేర్‌గా అమెరికాలో స్థిరపడగా, రెండో కుమారుడు రాకేష్ ప్రాథమిక విద్యను అంటే 5వ తరగతి వరకు గోవిందాపురంలోనే చదువుకున్నాడు. ఆ తర్వాత 5 నుంచి పదో తరగతి విద్య వరకు వత్సవాయిలో పూర్తి చేశాడు. కారేపల్లిలోని కవిత ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ పూర్తి చేసి ఆ తర్వాత అమెరికా వెళ్లాలన్న సంకల్పానికి పునాదులు వేసుకున్నాడు. ఆ క్రమంలోనే తల్లిదండ్రుల ఆశీస్సులు అందుకొని 2015లో అమెరికా పయనమై వెళ్లి అక్కడే ఎంబీఏ (ప్రాజెక్టు మేనేజ్మెంట్) పూర్తి చేసి అనతి కాలంలోనే ఉద్యోగం సంపాదించి కీలకమైన విధుల్లో రాణిస్తున్నాడు. సొంత దేశాన్ని వీడి గడిచిన 8 సంవత్సరాలుగా అమెరికాలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ భాగం రాకేష్ సొంత గడ్డపై తనకున్న మమకారాన్ని మాత్రం వీడలేదు. అవకాశం దొరికినప్పుడల్లా గ్రామానికి వచ్చి, వెళ్లడం అలవాటుగా మలచుకున్నాడు. ఈ క్రమంలోనే ఎప్పుడు తను ఊరికి చేరుకున్నా సొంత ఊరి మనుషులతో మమేకమై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆనవాయితీగా మలచుకున్నాడు. ఎవరికి కష్టం కలిగినా "నేనున్నా" అంటూ అండ దండగా నిలుస్తూ రాకేష్ మంచి పేరుగాంచారు. సొంత ఊరి అభివృద్ధిలో పాలుపంచుకోవడంతో పాటు పొరుగు మత విశ్వాసాలను సైతం గౌరవిస్తూ వారి ప్రార్థన మందిరాలకు కావాల్సిన సామాగ్రిని అందించి ఆశీస్సులు పొందుతున్నాడు. అలాగే విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగ్గా సాగేందుకు వారికి అనేక రకాలుగా తోడ్పాటును అందిస్తూ పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాడు. జన్మ నిచ్చిన ఊరితో పాటు కని, పెంచిన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కుటుంబ ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నాడు. "వంశానికొక్కడు" అన్న రీతిలో తల్లిదండ్రుల గౌరవాన్ని గ్రామంలో మరింతగా నిలుపుతూ తనదైన ముద్ర వేసుకున్నాడు.

BHAGAM SEVA FOUNDATION

## ఎల్లలు ఎరుగని సేవలు..

భాగం రాకేష్ స్వగ్రామమైన గోవిందాపురంలో సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే కబడ్డీ, పరుగు పందెం, మ్యూజికల్ చైర్ వంటి ఆటలను ఆడించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.

బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో వంద మంది పిల్లల



భోజన వసతి కోసం ప్లేట్లను అందించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు.

గోవిందాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి ఆంజనేయ స్వామి గుడి వరకు విద్యుత్ స్తంభాలను సొంత ఖర్చులతో వేయించారు.

తండ్రి రాధా కృష్ణమూర్తి పుట్టిన రోజును పురస్కరించుకొని గ్రామంలోని పంచాయతీ వర్కర్లకు కొత్త దుస్తులు పంపిణీ చేసి తన వినూత్నతను చాటుకున్నారు.

అల్లపాడు గ్రామంలోని చర్చికి రూ.15 వేలతో గ్రానైట్ బండలను సమకూర్చి అన్ని మతాల సారం ఒకటేనని నిరూపించారు.

–తాను ఎంతగానో అభిమానించే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో పాటు ఆయన తనయుడు నారా లోకేష్ ను గతేడాది కలిసి పులకించిపోయారు. వారితో పాటు పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు, మాజీ మంత్రి జవహర్ లను కలిసి పార్టీ పురోభివృద్ధిపై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో టిడిపి తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

–గోవిందాపురం గ్రామంలో విద్యుత్ షాక్ తో మరణించిన షేక్ నాగులు తో పాటు మరో ప్రమాదంలో మృతి చెందిన దార సెల్వ కుటుంబాలకు రాకేష్ ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ఒక్కొక్కరికి రూ. 5వేల నగదుతో పాటు నిత్యవసర వస్తువులను అందించి దాతృత్వం చాటుకున్నారు. అలాగే నిరుపేదలైన గండమాల సుందరమ్మ, నామ చుక్కమ్మ, మేడి అణవమ్మ, వస్రం చుక్కమ్మలకు ఒక్కో వెయ్యి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు.



గ్రామంలో రూ. 35వేల విలువ చేసే 17 ఎల్ఈడీ లైట్లను వీధి దీపాలుగా అమర్చి వీధుల్లో కాంతులు నింపారు. అలాగే బోనకల్లులో రూ. 35వేల విలువచేసే 12 ఎల్ఈడి లైట్లు వీధి దీపాలుగా అమర్చారు.

గోవిందాపురం చర్చికి శాంట క్లాజ్ తాత విగ్రహాన్ని బహుకరించడంతోపాటు రూ.15వేల విలువైన ఆమ్లిఫైర్ ను అందజేసి పరమత సహనాన్ని చాటుకున్నారు.

చోప్పకట్లపాలెంలో నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న రాకేష్ తన వంతుగా రూ.11 వేలను విరాళంగా అందించి ఎన్టీఆర్ పట్ల అభిమానం చాటుకున్నారు.

గ్రామంలోని పాఠశాలకు ముఖ ద్వారాలు లేక ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో రూ. 30 వేలతో సరికొత్త గేట్లను కొనుగోలు చేసి పాఠశాల ద్వారాలకు బిగించారు.

రాకేష్ తన సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృతపరిచేందుకు నడుం బిగించారు. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన మాతృ దినోత్సవం రోజున "భాగం సేవ ఫౌండేషన్"ను స్థాపించారు. తాను అమెరికాలో ఉన్నప్పటికీ ఈ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాకేష్ స్పష్టం చేశారు.





